ADVERTISING
నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
Contact Number 9059328777

రంగారెడ్డి శనివారం 06-12-2025 సంపుటి: 01 సంచిక :172 వేల: 2 రూ పేజీలు :08 ఎడిటర్: కట్ట హిమ పావని
Ranga Reddy Saturday 06-12-2025 Volume :01 Issue: 172 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani



# భారత్,రష్యాల శాంతిమార్గం

## భారత్ ఎల్లప్పుడు శాంతిపక్షమే

- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం -మిగతా 2 లో

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. -మిగతా 2 లో

# బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికొదిలేశారు

## వరివేస్తే ఉరి అని రైతులను బెదరించారు




- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని వేలకోట్లు వెనకేసుకున్నారు
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం
- రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం
- రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్,డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా గత పదేళ్లలో భారీగా ఆస్తులు సంపాదించారు.. కానీ ఈ ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేశారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ.. వరికి ప్రోత్సాహకాలిచ్చామని తెలిపారు. సన్న వడ్డుల పండిస్తే 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్ పేటెంట్ మా పార్టీదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకులు ఫాంహౌస్ లు కట్టుకున్నారు, విమానాలు కొన్నారు.. ఉద్యమగడ్డ వరంగల్ కు మాత్రం ఏమీ ఇవ్వలేదని ఘాటు విమర్శలు చేశారు. -మిగతా 2 లో



## దేవాలయాల డబ్బు ఇతరత్రా పనులకు వినియోగించరాదు

- డిపాజిట్లను వెంటనే వాపస్ చేయాలన్న సుప్రీం
- కేరళ ఆలయ కేసులో ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ**
:ఆలయాలకు చెందిన డబ్బును ఇతరత్రా పనులకు వినియోగించరాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేరళలో ఓ ఆలయానికి చెందిన సొమ్మును వాపస్ చేయడంలో కో ఆపరేటివ్ బ్యాంకులు తాత్సారం చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో-ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను -మిగతా 2 లో

## పాక్ రక్షణ దళాల అధిపతిగా మునీర్ నియామకం

- ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిమ్ మునీర్ మరింత శక్తివంతంగా తయారు
- రక్షణ దళాలకు తొలి చీఫ్‌గా ఆయన్ను నియమిస్తూ పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి ఆదేశాలు జారీ
- మిలిటరీ కమాండ్‌ను కేంద్రీకృతం చేసేందుకు పాక్ సర్కారు ఈ నిర్ణయం




**ఇస్లామాబాద్ డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిమ్ మునీర్ మరింత శక్తివంతంగా తయారయ్యారు. రక్షణ దళాలకు తొలి చీఫ్‌గా ఆయన్ను నియమిస్తూ పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి ఆదేశాలు జారీ చేశారు. అయిదేళ్ల పాటు అసిమ్ మునీర్ .. సీడీఎఫ్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్)గా కొనసాగనున్నారు. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవి కోసం మునీర్ పేరును పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రతిపాదించారు. అయితే ఆ ప్రతిపాదనకు ఆమోదం దక్కినట్లు పాక్ అధ్యక్ష కార్యాలయం తన ఎక్స్ -మిగతా 2 లో

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు డిమాండ్



**హైదరాబాద్, డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యతని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు.
-మిగతా 2 లో



## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ


- షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం
- జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం
- లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు

**పార్వతీపురం-**
చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు -మిగతా 2 లో

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం

## భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



**న్యూఢిల్లీ డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
: టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. -మిగతా 2 లో

## కేసీఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య



**గజ్వేల్,- డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా -మిగతా 2 లో

# భారత్,రష్యాల శాంతిమార్గం

మొదటి తరువాయి

తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

మొదటి తరువాయి

ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## దేవాలయాల డబ్బు ఇతరత్రా పనులకు వినియోగించరాదు

మొదటి తరువాయి

విచారిస్తూ న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా.. మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలను కుంటున్నారా? కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు ఆ నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముందని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. దేవుడి డబ్బును తిరిగి చెల్లించడానికి సమయం పొడిగించాలని కోరుతూ మాత్రమే కో-ఆపరేటివ్ బ్యాంకులు హైకోర్టును ఆశ్రయించడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ బ్యాంకుల పిటిషన్లను విచారించడానికి మాత్రం నిరాకరించింది. తిరునెల్లి దేవస్థానం ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన ఐదు సహకార బ్యాంకులు గడువు ముగిసినా, తిరిగి చెల్లించాలని పదేపదే అడిగినా.. డబ్బు ఇవ్వడానికి నిరాకరించాయి. దీంతో దేవస్థానం హైకోర్టును ఆశ్రయించింది. విచారణ తర్వాత రెండు నెలల్లోగా దేవస్థానం డిపాజిట్ మొత్తాన్ని తిరిగివ్వాలని బ్యాంకులను హైకోర్టు ఆదేశించింది.

## పాక్ రక్షణ దళాల అధిపతిగా మునీర్ నియామకం

మొదటి తరువాయి

అకౌంట్‌లో పోస్టు చేసింది.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పాత్రను ఇటీవల పాకిస్థాన్ క్రియేట్ చేసింది. రాజ్యాంగంలో 27వ సవరణ ద్వారా గత నెలల ఈ పాత్రను ఏర్పాటు చేసింది. మిలిటరీ కమాండ్‌ను కేంద్రీకృతం చేసేందుకు పాక్ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నది. అసిమ్ మునీర్‌కు మరిన్ని అధికారాలు ఇవ్వాలని షెహబాజ్ సర్కారు కొన్నాళ్లుగా ప్రయత్నిస్తున్నది. వాస్తవానికి నవంబర్ 29వ తేదీన ఆర్మీ చీఫ్‌గా మునీర్ మూడేళ్ల కాలపరిమితి ముగిసింది. ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్దు సర్వీసును కూడా మరో రెండేళ్లకు పొడిగించారు. పాక్ సైనిక బలగాల ఆఫీసర్లు ఇద్దరికీ అసిఫ్ అలీ జర్దారి బెస్ట్ విషెస్ చెప్పారు.

## కేసీఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

మొదటి తరువాయి

ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు.

# బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికొదిలేశారు

మొదటి తరువాయి

గత పాలకులు రైతు రుణమాఫీ చేయలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసింది.. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.. 3 కోట్ల 10 లక్షల మందికి ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టు ను కూడా సాధించలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారు. కాకతీయ యూనివర్సిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు ఆశించారు. కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదు. మీ ఓటునే ఆయుధంగా మార్చి.. గడీల పాలనను కూల్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోంది. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోంది. కాంగ్రెస్ వస్తే.. కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యింది.



వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమే. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చాం. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. గత ప్రభుత్వంపదేళ్లపాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా.. 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్నబియ్యం ఇస్తున్నాం. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించాం. సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం అని సీఎం అన్నారు. రేవంత్ తో సహా వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. వరంగల్ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సీఎం రేవంత్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటపై వరాల జల్లు కురిపించారు సీఎం రేవంత్. రూ.532.24 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ÷ఔ.82.56 కోట్లతో హన్మకొండ-నర్సంపేట-మహబూబాబాద్ రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ÷ఔ.17.28 కోట్లతో నర్సంపేట- పాఖాల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 56.40 కోట్లతో నర్సంపేట నుంచి నెక్కొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 20 కోట్లతో నర్సంపేట పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారు.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి పేదల్ని మోసం చేశారు.. పేదల ఆత్మ గౌరవం పెంచేందుకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కు ఏమేమి ఉన్నాయో వరంగల్ కు కూడా అవే తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మార్చి 31 లోపల వరంగల్ లో ఎయిర్ పోర్టును ప్రారంభించుకుంటామన్నారు. వరంగల్ లో అండర్ డ్రైనేజ్, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించుకుంటాం.. సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం

మొదటి తరువాయి

భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్-రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల



కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకరాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్-యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

-మిగతా 3 ఐ

## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

మొదటి తరువాయి

పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు.

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

మొదటి తరువాయి

పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికుల్గ ÷రిరజన్, పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ దీటుగా వరంగల్ నగర అభివృద్ధి పాటు
- మార్చి 21 నాటికి ఏర్పోర్ట్ శంకుస్థాపన
- కాకతీయ యూనివర్సిటీ ప్రధాని ప్రధాని జవహర్లాల్ నెహ్రు నిర్మాణం
- కాకతీయుల స్ఫూర్తిగా సమ్మక్క సారలమ్మ ఉద్యమస్ఫూర్తిగా ముందుకెళ్తాం
- 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర తెలంగాణలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించాం








**వరంగల్ ,డిసెంబర్ 5 ( నేటి దర్శిని బ్యూరో):** కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రెండేళ్లుగా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా 532. 24 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన సభా వేదిక నుంచి ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీ భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ ఆధ్వర్యంలోని హయాంలో ఏర్పడిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అనేక బహులార్ధక ప్రాజెక్టులు ప్రభుత్వ కంపెనీలు ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. ఓరుగల్లు కాకతీయ కాకతీయుల స్ఫూర్తిగా సమ్మక్క సారంగం సార్లు అక్క సమ్మక్క సారలమ్మ ఉద్యమ స్ఫూర్తిగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఉద్యమాలు గడ్డగా పేరుంది అన్నారు. కాళోజి నారాయణరావు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో ముందున్నారన్నారు. జీవితంలో చదువుతో మార్పు తీసుకొస్తుందని, చదువు ప్రపంచంలో మనను నిలబెడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని , వారికి కావలసిన ఏర్పాట్లు చేసే బాధ్యత తనదని తెలిపారు. భవిష్యత్తులో తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలు చేసే అవకాశం వస్తుందని భావితరాలకు మార్గదర్శకులుగా మారాలని తెలిపారు .వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీ మన దేశం మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిందని ,ఈ యూనివర్సిటీ నుంచి అనేక మేధావులు తయారయ్యారని, ఉద్యమాలకు గడ్డగా నిలిచిందని పేర్కొన్నారు. డిసెంబర్ చివరిలోగా మామును ఎయిర్పోర్ట్ భూసేకరణ పనులు పూర్తిచేసి మార్చి 31 లోపు పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ పనులను ప్రారంభించుకుందాం అని సీఎం పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, గత ప్రభుత్వం తెచ్చిన రుణమాఫీ వడ్డీ కి సరిపోతుందని, తాము ఒకేసారి 20,614 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల రేషన్ కార్డు ఇవ్వలేదని మేము లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు అందించే బాధ్యత మంత్రులు సీతక్క, సురేఖ కు అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు .ప్రస్తుతం 65 లక్షల చీరలు పంపిణీ చేశామని, ఇంకా 35 లక్షల చీరలు రావాల్సి ఉందన్నారు .ఎన్నికల కోడ్ తో ఆగిన చోట్ల పట్టణ ప్రాంతాల మహిళలకు మార్చ్ 8న, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. డ్వాక్రా మహిళలు వైట్ రేషన్ కార్డును కలిగిన మహిళలకు చీరలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు సీతక్క, సురేఖ, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి ప్రకాష్ రెడ్డి కడియం శ్రీహరి

# మహిళల రక్షణ సేవల అమలుపై కేంద్రం తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- మహిళా శిశు అభ్యున్నతికి కేంద్ర పథకాల అమలు అత్యంత కీలకం : ఎంపీ



**వరంగల్, డిసెంబర్ 5 (నేటి దర్శిని బ్యూరో):** మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, మహిళల రక్షణ సేవల అమలు రాష్ట్ర పురోగతికి కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ అంశాలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు.బేటీ బచావో బేటీ పడావో , మహిళా శక్తి కేంద్రం, అంగన్‌వాడీ–పోషణ 2.0, వన్ స్టాప్ సెంటర్లు, 181 హెల్ప్‌లైన్ వంటి కార్యక్రమాల అమలును శాఖ నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బి బి బి పి పథకం వల్ల బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివృద్ధిలో గణనీయ పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు.2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా 'మిషన్ శక్తి' అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా మహిళా అభివృద్ధి కేంద్రం అవగాహన కార్యక్రమాలు, పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.అంగన్‌వాడీ–పోషణ 2.0 ద్వారా పిల్లల పోషణ, ప్రీ–స్కూల్ విద్య, మౌలిక సదుపాయాల పురోభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ సెంటర్లు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోందని చెప్పారు. మీల్స్, టేక్ హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు జీవచక్ర విధానంలో పోషకాహారం అందుతున్నట్లు వివరించారు. మహిళలపై హింస నివారణలో వన్ స్టాప్ సెంటర్ల పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36 ఓ ఎస్ సి 2015 నుంచి 77,858 మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయని చెప్పారు. 181 మహిళా హెల్ప్‌లైన్ ఈ ఆర్ ఎస్ ఎస్–112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం తగ్గడం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలవేళ హవాలా డబ్బు కలకలం

- హైదరాబాద్ మహానగరంలో భారీగా హవాలా నగదు స్వాధీనం
- అంతరాష్ట్ర హవాలా ముఠాను అదుపులోకి తీసుకున్న బోయినపల్లి పోలీసులు



**హైదరాబాద్,డిసెంబర్05(నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలవేళ కలకలం. ఓవైపు ఎన్నికలకు సంసిద్ధమవుతున్న వేళ భారీగా అక్రమ హవాలా డబ్బు పట్టుబడడం శుక్రవారం సంచలనం సృష్టించింది. పక్కా సమాచారంతో బోయినపల్లి పోలీసులు అంతరాష్ట్ర హవాలా ముఠాను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పోలీసులు హవాలా నగదు స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది నెలల క్రితం కొంతమంది హవాలా డబ్బులు సరఫరా చేసే ముగ్గురు వ్యక్తులను పట్టుకుని వారిపై నిఘా పెట్టారు. పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ముంబై, గుజరాత్ల నుండి హవాలా డబ్బు సుమారు నాలుగు కోట్ల రూపాయలు వస్తున్నాయనే సమాచారం మేరకు మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డులో పోలీసులు నిగా పెట్టారు. ఈ క్రమంలో హవాలా డబ్బు తరలిస్తున్న నిందితుల కోసం ఎదురు చూస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా వారి వాహనాలను పోలీసులు చేజ్ చేసి పట్టుకున్నారు. అనంతరం వారి వాహనాలను బోయినపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ హవాలా నగదును పాత పది రూపాయల నోటు కోడ్ ఆధారంగా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ తనిఖీలలో సుమారు 4కోట్ల5లక్షల హవాలా డబ్బుల సంచులు లభించగా, ఇద్దరు నిందితులు, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ మోతీభాయ్ ప్రజాపతి (30), ప్రజ్ఞేష్ కీర్తి బాయి ప్రజాపతి (28) వృత్తిరీత్యా వ్యాపారులు. గత కొంతకాలంగా ఇద్దరు ముఠాగా ఏర్పడి హవాలా మార్గంలో భారీ ఎత్తున నగదు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో కారులో సుమారు నాలుగు కోట్ల ఐదు లక్షల రూపాయల నగదు హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు గట్టి నిఘ ఏర్పాటు చేశారు. మీరు వద్దనుండి కారుతో పాటు ఓ కారును సైతం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆర్థికపరమైన అంశాలలో నష్టాలను చవిచూసిన వేరు సులభంగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తులో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలియజేశారు.

# జర్నలిస్టులతో మాట, ముచ్చటకు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆహ్వానం




**వరంగల్, డిసెంబర్ 5 (నేటి దర్శిని బ్యూరో):** భారత రాష్ట్ర సమితి నిర్వహించనున్న మాట, ముచ్చట కార్యక్రమానికి జర్నలిస్టులు హాజరు కావాలని మాజీ ప్రభుత్వ విప్ , మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ వెస్ట్ లో ఈనెల 7న ఆదివారం జరుగుతుందని, దీక్షా దివస్ సందర్భంగా ఈ ఆహ్వానం అందించినట్లు తెలిపారు.

# మిడ్జిల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎడ్ల శంకర్

- గ్రామాభివృద్ధే లక్ష్యమని హామీ



**మిడ్జిల్, డిసెంబర్ 05 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల వేళ అభ్యర్థి ఎడ్ల శంకర్‌కు ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతుంది. గ్రామంలో ఎడ్ల శంకర్ అనుచరులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. గ్రామ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ప్రజల సేవే తన ధ్యేయమని ఎడ్ల శంకర్ హామీ ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. గ్రామంలో రోడ్ల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్య సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ప్రచార వేడి పెరుగుతున్న కొద్దీ మిడ్జిల్ సర్పంచ్ పోటీ మరింత హెూరాహెూరీగా మారే అవకాశం కనిపిస్తోంది.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెలుగమల రవీ



**యాచారం, డిసెంబర్ 5,(నేటి దర్శిని):** కాంగ్రెస్ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివేలి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని, నందీశ్వరాలయం లో పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి ర్యాలీ గా డప్పు సప్పులతో,బాజా, భజంత్రిలతో హంగు హార్బటలతో కదిలిశుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

# బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాయికంటి విజయ్ కుమార్



**యాచారం, డిసెంబర్ 5,( నేటి దర్శిని):** మండల పరిధిలో ని నంది వనపర్తి గ్రామంలో బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెలి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.బీజేపీ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, గ్రామంలోని దేవాలయాలలో పూజ కార్యక్రమలు నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి ర్యాలీ గా బాజా, హంగు హార్భాటాలతో భజంత్రిలతో కదిలివెలి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## సంపాదకీయం

# ముప్పుతిప్పలు పెడుతున్న పుతిన్!



ప్రేమంటుందీ, పెళ్లంటుందీ అది నాతోనా కాదా అన్నది స్పష్టం చేయటం లేదంటూ ఒక సినిమాలో బ్రహ్మానందం చెప్పినట్లుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ శాంతిచర్చలలో పుతిన్ వైఖరి గురించి చెప్పాడు. పోరును ముగించేందుకు శాంతి కావాలని పుతిన్ కోరుకుంటున్నాడు గానీ దానికి దారే తెలియటం లేదని ట్రంప్ అన్నాడు. ఏం చెప్పాలో తోచక ఏదో ఒకటి చెప్పటం తప్ప పుతిన్ ఏం కోరుతున్నాడో, ఇతర నాటో దేశాలు ఏం చేస్తున్నాయో అతగాడికి తెలియదా! ఉక్రెయిన్ సంక్షోభంలో నిమగమైన ఇతరులను పుతిన్ మూడు చెరువుల నీరు తాగిస్తున్నాడంటే అతిశయోక్తి కాదు. ఎంత పెద్ద ఏనుగైనా ఇరకాటంలో పడినపుడు ఘీంకరించటం తప్ప చేయగలిగిందేమీ లేదు. చర్చల పేరుతో ప్రపంచ సమయాన్ని వృధా చేస్తున్నా డని పశ్చిమదేశాలు ఆరోపించగా, శాంతిని కోరుకుంటున్నాడని తన యంత్రాంగం విశ్వసిస్తున్నదని పుతిన్ గురించి ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు ట్రంప్ దూతలు స్టీవ్ విట్‌కాఫ్,జారెడ్ కుషనర్ (ట్రంప్ అల్లుడు) మాస్కోలో ఐదు గంటల పాటు జరిపిన చర్చలు ఎలాంటి ఫలితం లేకుండానే ముగిశాయి. దీంతో జెలెన్‌స్కీతో జరిపే చర్చలను రద్దు చేసినట్లు వార్తలొచ్చాయి. తమ మీద నెపం మోపితే కుదరదని, ఇప్పటి వరకు ఎలాంటి రాజీకీ ప్రాతిపదిక కుదరలేదని రష్యా ప్రతినిధి చెప్పాడు. ప్రారంభించింది రష్యానే గనుక ముగించాల్సింది కూడా వారే అని ఐరోపా, ఉక్రెయిన్ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. ఒక వైపు చర్చలంటూనే మరోవైపు ఐరోపా కమిషన్ నేతలు తమ దేశాల్లో స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను తనఖా పెట్టి ఉక్రెయిన్ మిలిటరీకి 90బిలియన్ యూరోలు ఇచ్చేందుకు పూనుకున్నారు. ఐరోపా కోరుకుంటే తాను కూడా యుద్ధానికి సిద్ధమేనని, తరువాత తనతో చర్చించేందుకు ఎవరూ మిగలరని పుతిన్ చేసిన హెచ్చరికను చూడాల్సి ఉంది. పశ్చిమ దేశాల అండతో ఉక్రెయిన్ బాల్టిక్, నల్లసముద్ర జలాల్లో ఉన్న రష్యా చమురు టాంకర్లపై దాడులు జరిపి రెచ్చగొట్టటం కొనసాగిస్తూనే ఉంది. దానికి ప్రతిగా డెన్మార్క్, రుమేనియాలపై రష్యా దాడులకు దిగితే వివాదాన్ని విస్తరించాలన్నది నాటో దేశాల కుట్ర. మూడింట రెండువంతుల నాటో దేశాలు ఉక్రెయిన్‌కు నాలుగు బిలియన్ డాలర్ల విలువగల ఆయుధాలు అందించాలని నిర్ణయించాయి. ఐరోపాతో సంబంధంలేని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కూడా మంటను ఎగదోసేం దుకు తమ వంతు అందచేస్తామని ప్రకటించాయి. ట్రంప్ దూతలు మాస్కోలో చర్చలకు వచ్చే ముందు పుతిన్ హెచ్చరిక జారీచేశాడు. ఐరోపా దేశాలు ఒక పక్షాన యుద్ధంలో ఉన్నాయి, శాంతికి అడ్డుపడుతున్నాయి. ఒక వేళ ఆకస్మికంగా పోరు ప్రారంభించాలనుకుంటే ఆ పని చేయవచ్చు. తరువాత తనతో చర్చించేవారెవరూ మిగలరని, చర్చలకు తాను సిద్ధమేనని, ఉక్రెయిన్ గనుక ఒప్పందాన్ని తిరస్కరిస్తే తన సేనలు మరింత ముందుకు వెళతా యని అన్నాడు. ప్రస్తుతం 19శాతం ఉక్రెయిన్ ప్రాంతాలు (1,15,600 చదరపు కిలోమీటర్లు) రష్యన్ సేనల ఆధీనంలో ఉన్నాయి. కీలకమైన పోక్‌రోవస్క్ పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పుతిన్ ప్రకటించాడు. శాంతి ఒప్పందానికి ఒప్పించేందుకు అమెరికన్లు అనేక బిస్కెట్లు వేస్తున్నారు. ఉక్రెయిన్‌లో కొంత ప్రాంతాన్ని అప్పగిస్తామని, రష్యా చమురు రంగంలో అమెరికా పెట్టుబడులు పెడతామని, జి7 ధనికదేశాల కూటమిలో తిరిగి రష్యాకు స్థానం కల్పిస్తామని చెబుతున్నారు. అవన్నీ సరే, ఎన్నడూ ఉక్రెయిన్ నాటోలో చేరకూడదని, దాని సైన్యానికి పరిమితులు విధించాలని, క్రిమియా, డాన్‌బోస్,ఖేర్సన్, జపోర్జియా ప్రాంతాలను తమకు చెందినవిగా గుర్తించాలని, ఉక్రెయిన్‌లో రష్యన్ భాష మాట్లాడేవారికి రక్షణ కల్పించాలని పుతిన్ డిమాండ్ చేస్తున్నాడు. దీనికి అంగీకరించటం అంటే దాసోహం కావటం తప్ప మరొకటి కాదని ఉక్రెయిన్ వ్యాఖ్యానిం చింది. మాస్కోకు కొన్ని ప్రాంతాలను అప్పగిస్తే తరువాత తమ సభ్యదేశాలపై దాడులకు దిగుతుందని నాటో నేతలు అన్నారు. దీన్ని మాస్కో తోసిపుచ్చింది. రష్యా షరతులను అంగీకరిస్తే 2014 నుంచి ఐరోపా దేశాలు చేస్తున్న వాదనలు, రష్యాకు వ్యతిరేకంగా పన్నిన కుట్రలన్నీ వమ్మయినట్లే. అదే జరిగితే ఐరోపా యూనియన్‌పై అక్కడి ధనిక దేశాల పట్టుకూడా సడలుతుంది. దాని ప్రభావం ఒక్క ఐరోపాకే కాదు, యావత్ ప్రపంచంపై అమెరికా, ఐరోపా దేశాల ప్రభావం దిగజారిపోవటం ఖాయం. ప్రపంచ రాజకీయాల్లోనే అనేక మార్పులు సంభవిస్తాయి. అందుకే పశ్చిమదేశాలు అలా జరగకుండా నానాతంటాలు పడుతున్నాయి!

# రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

- ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం
- సర్వీసుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు




**న్యూఢిల్లీ : - డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-24693963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷-జ్గ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది. కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

# 10 నిమిషాల్లో డెలివరీ'ని నిషేధించాలి

**న్యూఢిల్లీ : : - డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
వాణిజ్యసంస్థలు అందించే త్వరిత సేవలు 'పది నిమిషాల్లో డెలివరీ'ని నిషేధించాలని, గిగ్ కార్మికులకు రక్షణ కల్పించాలని ఆప్ ఎంపి రాఘవ చద్దా డిమాండ్ చేశారు. త్వరిత సేవల తీవ్ర ఒత్తిడితో గిగ్ కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను కార్మికుల పట్ల 'క్రూరత్వం'గా ఆయన అభివర్ణించారు. శుక్రవారం రాజ్యసభలో జీరో అవర్ సందర్భంగా ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. డెలివరీ సిబ్బంది రోబోలు కాదని, వారు ఒకరి తండ్రి, భర, సోదరుడు, కుమారుడు అయిన వ్యక్తులు అని అన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని, ఈ పదినిమిషాల డెలివరీ క్రూరత్వం అంతం కావాలని అన్నారు. వినియోగదారులు తమ ఆహారం పది నిమిషాల్లో తమకు చేరుతుందని ఆశించినప్పటికీ.. గిగ్ కార్మికుల సంక్షేమం గురించి కూడా ఆలోచించాలని అన్నారు. జొమాటో, స్విగ్గీ, బ్లింకెట్, జెప్టో వంటి ప్లాట్‌ఫామ్‌లు, ఓలా, ఉబర్ వంటి రైడింగ్ సంస్థలు, హోమ్ సర్వీస్ ప్రొవైడర్స్‌కి చెందిన డెలివరీ సిబ్బందిని 'భారత ఆర్థిక వ్యవస్థలో అదృశ్య చక్రాలు'గా ఆయన అభివర్ణించారు. ' ప్రతిరోజూ మనం మొబైల్ ఫోన్‌లో యాప్‌లో ఒక బటన్‌ను నొక్కితే మీ ఆర్డర్ రాబోతోందని, ఆర్డర్ డెలివరీ చేయబడిందని, మీ రైడ్ వచ్చిందని నోటిఫికేషన్ వస్తుంది. అయితే ఈ నోటిఫికేషన్ వెనుక మనం గుర్తించని ఒక వ్యక్తి ఉంటాడు' అని అన్నారు. త్వరిత వాణిజ్యసంస్థలు, డెలివరీ కంపెనీలు బిలియన్ డాలర్ల విలువలను సాధించడానికి, యునికార్న్‌లుగా మారడానికి సహాయపడినప్పటికీ, గిగ్ కార్మికుల పరిస్థితి రోజువారీ వేతన కార్మికుల కంటే దారుణంగా ఉందని ఆయన అన్నారు. కార్మికులు వినియోగదారుల ఫిర్యాదుల గురించి నిరంతరం భయపడుతుంటారని, 5-7 నిమిషాలు ఆలస్యమైతే తిట్టడం, బెదిరింపులు వస్తాయని, ఇవి వారి పని తీరుపై, ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.



# క్లౌడ్‌ఫేర్ సేవలకు మళ్లీ అంతరాయం




**న్యూఢిల్లీ: - : - డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
ప్రపంచంలో అతి పెద్ద ఇంటర్నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్‌లో ఒకటైన క్లౌడ్‌ఫేర్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా శుక్రవారం మరోసారి అంతరాయం ఏర్పడింది. నవంబర్ 18న కూడా ఇదే విధంగా యూజర్లు ఇబ్బందులు పడ్డారు. ఇలా జరగడం మూడు వారాల్లో ఇది రెండోసారి. క్లౌడ్‌ఫేర్ సేవల్లో శుక్రవారం అంతరాయం వల్ల జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్స్, క్లౌడ్, పెర్‌ప్లెక్సిటీ వంటి ఏఐ టూల్స్, మేక్‌మైట్రిప్ వంటి ట్రావెల్ ప్లాట్‌ఫామ్స్, గూగుల్ మీట్ యూజర్స్ ఇబ్బందులు పడ్డారు. ఉపాధ్యాయులు, ఆఫీస్ టీమ్స్, విద్యార్థులు దిక్కుతోచని స్థితిని అనుభవించారు.

# అనిల్ అంబానీకి మరో షాక్..

- రూ.1,120 కోట్ల ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ



**న్యూఢిల్లీ : : - డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ కి మరో షాక్ తగిలింది. యస్ బ్యాంక్‌ను మోసం కేసులో రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన రూ. 1,120 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఇందులో 18 ఆస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్, షేర్‌హోల్డింగ్ వంటివి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు చెందిన 7 ఆస్తులు, రిలయన్స్ పవర్ లిమిటెడ్‌కు చెందిన రెండు ఆస్తులు, రిలయన్స్ వాల్యూ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 9 ఆస్తులు ఉన్నాయి. కాగా, మనీలాండరింగ్‌కు సంబంధించి ఇప్పటికే రూ. 8,997 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజా చర్యతో వాటి విలువ మొత్తం రూ. 10 వేల కోట్లకు పైగానే ఉంది. కాగా, అనిల్ అంబానీకి చెందిన గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి.

# చచ్చినట్టు నటించి.. బతికిపోతానండి!

- పరిశుభ్ర ప్రాంతాల్లో చనిపోయినట్టు నటించే బ్యాక్టీరియా



**హైదరాబాద్, : - డిసెంబర్ 5 (నేటి దర్శిని):**
అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను డిస్‌ఇన్ఫెక్ట్ క్లీనర్లతో, చేతులను హ్యాండ్ వాష్, శానిటైజర్లతో మనం తరుచూ శుభ్రం చేసుకొంటూ ఉంటాం. ఐసీయూల్లో, ల్యాబ్‌లలో, స్పేస్‌క్రాఫ్ట్ అసెంబ్లీ రూమ్స్‌లో సూక్ష్మజీవుల రహిత వాతావరణం చాలా ముఖ్యం. దీంతో క్లీనింగ్ అనంతరం బయోసెన్సార్ తరహా డివైజ్‌లతో ఆయా ప్రాంతాలను తరుచూ చెక్ చేస్తూ ఉంటారు. అయితే, తాను బతికి ఉన్నప్పటికీ.. చనిపోయినట్టు టెర్షికోకస్ ఫెనిసిస్ వర్గం బ్యాక్టీరియాలు ఏమారుస్తాయట.

## ఊరు మధ్యలో ఉన్న స్వాగత్ వైన్స్ ఊరు చివరకు మార్చాలి

- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ




**చండూరు, డిసెంబర్05 (నేటి దర్శిని):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఊరు మధ్యలో ఉన్న వైన్స్ షాపులు ఊరు చివరలో ఏర్పాటు చేయాలి. కానీ బ్రహ్మం గారి గుడి దగ్గరలో ఉన్న స్వాగత్ వైన్స్ ను అంతకుముందు పాత వైన్స్ షాపు ఉన్న స్థానంలోనే కొత్త వైన్స్ షాపు ను ఏర్పాటు చేశారు. ఈ వైన్స్ షాపు వలన అయ్యప్ప స్వామి గుడికి వెళ్లే అయ్యప్ప భక్తులకు, బ్రహ్మంగారి గుడికి వెళ్లే భక్తులకు, గీతా స్కూలు కు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు చాలా ఇబ్బందికరంగా ఉంది అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి త్వరితగతిన ఇక్కడ ఉన్న స్వాగత్ వైన్స్ షాప్ ను తొలగించి ఊరు చివరకు మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏసీబీ వలలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్



**చండూర్, డిసెంబర్05 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా చండూరు మండలం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ ఓ రైతు నుండి సుమారు రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌ను, ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గట్టుపల్ మండలం, తెరట్‌పల్లి గ్రామానికి చెందిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ పై సమాచార హక్కు చట్టం కింద బాధితులు వివరాలు కోరగా అందుకు గాను సుమారు రూ.20 వేలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ బాలాపూర్ లోని తన నివాసంలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి భీమరాజు నర్సింగ్

- ఫుట్ బాల్ గుర్తును బలపర్చిన బి.ఆర్.ఎస్.




**చండూర్, డిసెంబర్05 (నేటి దర్శిని):** చండూర్ మండలంలోని కొండాపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి భీమరాజు నర్సింగ్ శుక్రవారం రోజున కొండాపురం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలని మీ అమూల్యమైన పోస్టల్ బ్యాలెట్ నాలుగు నెంబరు పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పలువురు గ్రామ ప్రజలు హారతి, కుంకుమ తిలకంతో స్వాగతం పలికారు అంతే కాకుండా తప్పకుండా పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉప్పునుతుల చంద్రయ్య, కర్నాటి రవి, బరిగేల నగేష్, శ్రీశైలం, ప్రసాద్, కొమ్ము గణేష్, రవి, శేఖర్, శివ, మహిళలు సత్తయ్య,చంద్రమోలి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి.టి.చంద్రయ్య గౌడ్



**మిడ్జిల్, డిసెంబర్05, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల పరిధిలోని వాడియాల గ్రామానికి చెందిన టి చంద్రయ్య గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ప్రజలందరు నన్ను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటును నాకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను. బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బలపరిచినట్లు చంద్ర గౌడ్ తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్

- బీజేపీ నేతల అక్రమ నిర్బంధాలు హౌస్ అరెస్ట్ లపై జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆగ్రహం
- కనీసం బయటికి వెళ్ళే హక్కు కూడా లేదా ?
- ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులను గుర్తు తెస్తున్నారు..?



**వరంగల్ ,డిసెంబర్ 5, (నేటి దర్శన బ్యూరో):** వరంగల్ జిల్లా నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సభకి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ లు, గృహ నిర్బంధాలు చేయటంపై బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ లు చేస్తారా ? అంటూ మండిపడ్డారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని రవికుమార్ దుయ్యబట్టారు. బీజేపీ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులను గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని,బీజేపీ నేతలపై ప్రభుత్వం జులుం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని గంట రవికుమార్ అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులను జిల్లా అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు.

## మహిళల రక్షణ, సౌకర్యాలపై లోక్ సభలో ప్రైవేటు బిల్లులను ప్రవేశ పెట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- తెలంగాణ నుంచి మహిళ రక్షణ బిల్లును ప్రవేశపెట్టడం విశేషం
- మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం
- దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉండరున్నాయని మహిళా సంఘాల హర్షం



**వరంగల్, డిసెంబర్ 5 ( నేటి దర్శిని బ్యూరో):** మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రెండు కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు,అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు,కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని మొదటి బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఇక రెండో ప్రైవేట్ బిల్లులో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితిలో ఉన్న స్త్రీలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం, ఆధార వేతనాలు, గృహ భద్రత, సామాజిక సంక్షేమ చర్యలు తక్షణం అందేలా ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా, మహిళా సాధికారత దిశగా ఇది మరొక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. వరంగల్ ఎంపీ ప్రవేశపెట్టిన ఈ బిల్లులు దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉండనున్నాయని మహిళ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూన్నాయి.

## పిట్టలగూడెం సర్పంచ్ బరిలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి కుంభం లక్ష్మీప్రశాంత్ రెడ్డి

- గతంలో ఉపసర్పంచ్‌గా చేసిన అనుభవం
- మహిళలు, యువకులు, వృద్ధులు మద్దతుతో బి.ఆర్.ఎస్ విజయం ఖాయం...
- గ్రామాభివృద్ధి నా ధ్యేయం" కుంభం లక్ష్మీప్రశాంత్ రెడ్డి...



**గుర్రంపోడు, డిసెంబర్ 5 (నేటి దర్శిని):** పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ పదవికి బి.ఆర్.ఎస్ పార్టీ తరపున కుంభం లక్ష్మీప్రశాంత్ రెడ్డి బరిలో దిగారు. బుధవారం గుర్రంపాడు లోని రైతు వేదిక వద్ద జరిగిన నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు, అనుచరులు, బి.ఆర్.ఎస్ నాయకులు భారీగా పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ శ్రేణులు కండువాలు ధరించి ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి తరలివచ్చారు. నామినేషన్ దాఖలు అనంతరం లక్ష్మీప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ – "గత ఐదేళ్లలో ఉపసర్పంచ్‌గా సేవ చేసిన అనుభవం నాకు పెద్ద పాఠం అయింది. ఆ కాలంలో ప్రజల సమస్యలు దగ్గరగా తెలుసుకున్నాను. ఈ సారి సర్పంచ్‌గా ఎన్నికైతే పిట్టలగూడెం గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించడమే నా లక్ష్యం" అన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇంకా తాగునీటి, రహదారుల, మురుగు కాలువల సమస్యలు ఉన్నాయని, వీటిని ప్రాధాన్యతతో పరిష్కరించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే, పేద కుటుంబాల సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలు, మహిళల ఆత్మనిర్భరత కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. "మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కోల్పోయారు. రెండు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు ఎలాంటి కృషి చేయలేదు. నేడు ఓట్లు అడగడానికి ఎలా వస్తారు?" అని ప్రశ్నించారు. గ్రామ ప్రజలు బి.ఆర్.ఎస్ వెంటే ఉన్నారని, పార్టీ అభివృద్ధి పాలనపై నమ్మకం పెరిగిందని తెలిపారు. అంతేకాక, లక్ష్మీప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ – "మన గ్రామానికి మిషన్ భగీరథ నీళ్ల సరఫరా, పక్కా రహదారులు, పంచాయతీ భవనం,మహిళల కోసం స్వయంసహాయక సంఘాల ప్రోత్సాహం వంటి అంశాలపై దృష్టి పెట్టబోతున్నాను అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ – "ఉపసర్పంచ్‌గా ఉన్నప్పుడే లక్ష్మీప్రశాంత్ రెడ్డి చేసిన సేవలు ప్రజలందరికీ తెలుసు. ఈసారి ఆమె సర్పంచ్ అయితే పిట్టలగూడెం నిజమైన ఆదర్శ గ్రామంగా మారుతుంది" అని అభిప్రాయపడ్డారు. గ్రామ మహిళలు, యువకులు, వృద్ధులు బి.ఆర్.ఎస్ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మీప్రశాంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది.

# దివ్యాంగులపై చిన్న చూపు తగదు

- ఇందిరా దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రెడ్డి
- కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరే రాకపోతే ఎలా : పాండు



**రంగారెడ్డి,డిసెంబర్05(నేటి దర్శిని):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాకపోవడం చాలా బాధాకరమని, ప్రతి చోట దివ్యాంగులను చిన్నచూపే చూస్తున్నారని, ఇందిరా దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల రవీందర్ రెడ్డి, ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం అధ్యక్షులు పాండు, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం సీనియర్ నాయకులు రామచంద్రయ్యలు అన్నారు. వికలాంగుల కోసం వికలాంగుల కార్యక్రమం నిర్వహించి సంబంధిత జిల్లా కలెక్టరే కార్యక్రమానికి రాకపోతే ఎలా అని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.... దివ్యాంగులు అంటేనే సమాజం చిన్నచూపు చూస్తుందని, కలెక్టర్ కార్యక్రమానికి రాకపోవడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా డిడబ్ల్యుఓ, డిఆర్డిఏ అధికారిని శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన వికలాంగుల దినోత్సవం లో వికలాంగులకు అవమానం తప్ప మరేది లేదని వారు అన్నారు. సభా వేదికపై ఒకరిద్దరు దివ్యాంగులు తప్ప, పూర్తిగా సిడిపిఓ లతోనే నిండిపోవడం, కనీసం వారికి దివ్యాంగుల దినోత్సవం అని కూడా అనరావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేజి కింద దివ్యాంగులను కూర్చోబెట్టి, స్టేజి పైన సిడిపిఓ లను అందరిని కూర్చోబెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉందా లేదా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు అన్నారు. తూతూ మంత్రంగా దివ్యాంగుల దినోత్సవాలు నిర్వహించడం సరికాదని, దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూడడం తగదని వారు అన్నారు. రంగారెడ్డి జిల్లా డిడబ్ల్యుఓపై దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజకు, సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా లో దివ్యాంగుల సంక్షేమ శాఖకు సంబంధించిన అధికారి సూపరింటెంట్ గత 15 రోజులుగా విధులకు రాకపోవడంతో జిల్లాలోని దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖను గాడిలో పెట్టాలని వారు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# టియుడబ్ల్యుజెతోనే జర్నలిస్టుల సంక్షేమం

- ఐజెయు నిరంతరం జర్నలిస్టుల పక్షాన పోరాటం
- త్వరలోనే యూనియన్ నుంచి హెల్త్ క్యాంపు,శిక్షణ తరగతులు
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్
- యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం
- అధ్యక్ష, కార్యదర్శులుగా నాగరాజుగౌడ్, సతీష్ రెడ్డి








**మిడ్జిల్, డిసెంబర్ 5, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** టియుడబ్ల్యుజే (ఐజెయూ )గత 70 ఏళ్లుగా నిరంతరంగా జర్నలిస్టుల పక్షాన్నే పోరాటం చేస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ పునరుద్ఘాటించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభ ను కనివినీ ఎరుగని రీతిలో విజయవంతం చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ లో ఒకరు గొప్ప మరొకరు తక్కువ అని ఉండదన్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, జర్నలిస్ట్ ల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేయాలన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం ఎన్నికల అధికారి బాలస్వామి మాట్లాడుతూ జిల్లా కమిటీ ఏకగ్రీవం చేసేందుకు అందులో భాగస్వములైన అందరికి ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ బాగా పని చేసి గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని కృషి చేయాలన్నారు. ఇండ్లు రాని జర్నలిస్ట్ ల పక్షాన పోరాడాలని కోరారు. ప్రశాంత్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా ఉమ్మడి జిల్లాలో కమిటీ లు, మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు.సమిష్టిగా ఏకగ్రీవం చేసినందుకు సంతోషంగా లో ఉందని యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షుడు దత్తు మాట్లాడారు. మహాసభ కన్వీనర్ కేఏ విజయరాజు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నూతన కార్యవర్గం ఏకగ్రీవం**

టియుడబ్ల్యూ జే (ఐ జే యు) మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడిగా నాగరాజుగౌడ్, జిల్లా కార్యదర్శిగా ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా జిల్లెల రఘు, ఉపాధ్యక్షులుగా పవన్ కుమార్ రెడ్డి, కరణం భాస్కర్ రావు, ఐలమోని శేఖర్, మెహరాజ్ సంయుక్త కార్యదర్శులు గా ఎం రవీందర్ గౌడ్, ఎండి జాఫర్, ప్రభాకర్, గోకులం వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, వేణుగోపాల చారి, గొడుగు వెంకటయ్య, వీరాజీ, శేఖర్, శివప్రసాద్ గౌడ్, శేఖర్, అనిల్ కుమార్, శివకుమార్, వెంకటేష్ గౌడ్, నరసింహారెడ్డి, ఎం శ్రీనివాసులు, రామకృష్ణ, వేణు, మాణిక్ రావు, ఎన్ చంద్రశేఖర్ గౌడ్, కొత్త గోపాల్ ఉన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి రిపోర్టర్ రాజేందర్ గుండెపోటుతో మృతి ..


- నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు..



**రంగారెడ్డి,డిసెంబర్ 05(నేటి దర్శిని):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తకేలపల్లి రాజేందర్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన వయసు 42 సంవత్సరాలు. రాజేందర్ కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు.గత ఏడేండ్లుగా రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేందర్ కు శుక్రవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడంతో చికిత్స కోసం కల్వకుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో కన్వీనర్ పులిపలుపుల ఆనందం, రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ తదితరులు రాజేందర్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్ళి రాజేందర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో అనారోగ్య సమస్యలతో అనేకమంది జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జర్నలిస్టులకు వైద్యం అందక చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కార్యదర్శి తిరుపతి సభ్యులు సహాయ కార్యదర్శి తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# గూడూరు సర్పంచి బరిలో ... జిట్ట బోయిన వెంకటమ్మ యాదవ్

- అభిమానులతో కలిసి నామినేషన్ వేసిన వెంకటమ్మ





**పాలకుర్తి, డిసెంబర్( నేటి దర్శిని):** జనగామ జిల్లా, పాలకుర్తి మండలం లోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన గూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు జిట్ట బోయిన వెంకటమ్మ యాదవ్ తన అభిమానులతో కలిసి శుక్రవారం రోజు నామినేషన్ వేశారు. జిట్టబోయిన వెంకటమ్మ యాదవ్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ జనగామ జిల్లా అధ్యక్షురాలిగా, పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేశారు. గూడూరులో యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన సుమారు 15 వందలకు పైగా ఓటర్లు ఉండడంతో వెంకటమ్మ కు కలిసి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా... కాంగ్రెస్ పార్టీలోనే గత 20 సంవత్సరాలుగా కొనసాగుతూ పనిచేస్తూ వస్తుంది. వెంకటమ్మని సర్పంచ్ అభ్యర్థిగా ఉండాలని గ్రామస్తులు పలువురు ఒత్తిడి చేయడంతోనే సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గ్రామంలో మెజార్టీ ప్రజల మద్దతు వెంకటమ్మకు ఉండడంతో... గూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెంకటమ్మ సంతోషం వ్యక్తం చేశారు. అనేక ప్రజాసేవ కార్యక్రమంలో పాల్గొంటున్న వెంకటమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.

# బీసీల రిజర్వేషన్ కోసం అమరుడైన సాయి ఈశ్వరాచారికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళులు



**దేవరకొండ,డిసెంబర్05(నేటి దర్శిని):** దేవరకొండ పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకపోవడం వలన యువత, విద్యా,ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కోల్పోవడం యువత దిగ్భ్రాంతికి గురై ఆత్మహుతి చేసుకోవడం బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట రిజర్వేషన్స్ విషయంలో కట్టుబడి ఉండి ఆత్మహౌతులను ఆపి, రాజ్యాంగబద్ధంగా రావాల్సినటువంటి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చో ల్లేటి భాస్కరాచారి రెడ్డి కోటేశ్వరరావు, పున్న తదితరులువెంకటేష్ రంజాన్ బేగ్ డాక్టర్ భాష చౌహాన్ కొండపల్లి శీను దామెర సామ్సంగ్ సుధాకర్ ఆచారి శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కు అధికంగా వసూలు చేస్తే కేసులు ఖాయం

- పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్



**చండూర్,డిసెంబర్05 (నేటి దర్శిని):** గ్యాస్ సిలిండర్ సరఫరా లో అక్రమాలు ఉపేక్షించే ప్రసక్తే లేదని.గ్యాస్ డెలివరీ బాయ్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. శుక్రవారం నాడు ఆయన చండూరు లో గ్యాస్ సిలిండర్ ల అధిక వసూళ్ల పై కొందరు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..గ్యాస్ సిలిండర్ ల డోర్ డెలివరీ కి అక్రమంగా అధికంగా వసూలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు.గ్యాస్ బండల సరఫరా లో కొందరు డెలివరీ బాయ్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఫిర్యాదు లు వస్తున్నాయన్నారు.అక్రమ వసూళ్ల కు పాల్పడే వారిపై ఒక్కరు ఫిర్యాదు చేసినా చాలు అని రఘునందన్ సూచించారు.గ్యాస్ కు రశిదు కూడా ఇవ్వటం లేదన్న ఫిర్యాదులు అధికంగా ఉన్నాయని ఆక్షేపించారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్స్ తహసిల్దార్ కార్యాలయలలో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం






**మంచిర్యాల,డిసెంబర్05 (నేటి దర్శిని):** శుక్రవారం మంచిర్యాల జిల్లా ఏడి కార్యాలయం తహశీల్దార్ కార్యాలయలలో మంచిర్యాల టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అలాగే విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ఇలా మొత్తం 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు. సభ్యులు కలిపి ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో మా యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలిసి డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి సంయుక్త కార్యదర్శి సునీత, ఏడి శ్రీనివాస్, డిఐ నసీర్, ఏడి శేషురావు, సర్వేయర్స్ కుమార్, సైదులు సర్వే రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు...

# మద్యం,గంజాయి మత్తులో బస్సును అడ్డగించిన యువకులు



**ఆమనగల్, డిసెంబర్ 5, (నేటి దర్శిని ప్రతినిధి) :** ఆమనగల్ మద్యం ,గంజాయి, మత్తులో ఉన్న ముగ్గురు యువకులు ఆర్టీసీ బస్సును అడ్డగించి డ్రైవర్ తో పాటు ప్రయాణికులపై దాడికి దిగారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పట్టణానికి చెందిన ఆ ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆర్టీసీ విధులకు అటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై బి .వెంకటేష్ హెచ్చరించారు. నిందితులను శుక్రవారం రిమాండ్ కుతరలించారు.



TUWJ(IJU) మహబూబ్ నగర్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కాటం నాగరాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు.

# పిట్టలగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

● సుదిని సునీత జగదీశ్వర్ రెడ్డి



**గుర్రంపోడు, డిసెంబర్ 5 (నేటి దర్శిని):** పిట్టలగూడెం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుదిని సునీత జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. సునీత జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామాభివృద్ధి పథంలో ప్రజలతో కలిసి ముందుకు సాగేందుకు అవకాశం ఇవ్వండి. నేను రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను అమలు చేసి గ్రామాన్ని ఒక మోడల్ గ్రామ పంచాయతీగా మార్చుతాను" అని చెప్పారు. యువతలో ఉన్న ఉత్సాహం, గ్రామాభివృద్ధిపై ఉన్న మమకారం తనను ఎన్నికల రంగంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాయికంటి విజయ్ కుమార్






**యాచారం, డిసెంబర్ 5,( నేటి దర్శిని):** మండల పరిధిలో ని నంది వనపర్తి గ్రామంలో బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెలి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, గ్రామంలోని దేవాలయాలలో పూజ కార్యక్రమలు నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి ర్యాలీ గా బాజా, హంగు హార్భాటాలతో భజంత్రిలతో కదిలివెలి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

# గ్రామాభివృద్ధి మా లక్ష్యం-ప్రజల ఆశీస్సులతో విజయాన్ని సాధిస్తాం: చాడ ప్రమీల చక్రవర్తి





**గుర్రంపోడు, డిసెంబర్ 5 (నేటి దర్శిని):** గుర్రంపోడు మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో సర్పంచ్ పదవికి చాడ ప్రమీల చక్రవర్తి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. అనంతరం బాజాలు, భజంత్రిలతో, హంగు హార్భాటాలతో ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. చాడ ప్రమీల చక్రవర్తి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామ పెద్దలు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కరీంనగర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి

**కరీంనగర్,డిసెంబర్ 5 (నేటి దర్శిని):** నగునూరు నుండి జూబ్లీ నగర్ వెళ్తున్న దారిలో నవంబర్ 30వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, చామనపల్లి గ్రామానికి చెందిన రమేష్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. గాయపడిన రమేష్‌ను వెంటనే హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపరీక్ష నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఖనిలో పోలీసుల తనిఖీలు..!

● భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకే వాహనతనిఖీలు : గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి.



**గోదావరిఖని: డిసెంబర్ 5 (నేటి దర్శిని):** బాబ్రీ మజీద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనియా సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లు ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్ 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ, సిబ్బంది తో ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. ప్రధాన జంక్షన్‌లు, కాలనీలు, మజీదులు, ముఖ్యమైన ప్రాంతాలు చుట్టుపక్కల కఠిన నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ లు తెలిపారు. ఈ తనిఖీ లలో ఎస్ ఐ లు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రాకను స్వాగతిస్తూ ఓయూ జేఏసీ మహా ర్యాలీ




**హైదరాబాద్,డిసెంబర్ 5 (నేటి దర్శిని):** గత ప్రభుత్వాలు ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురిచేసిన కారణంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి యూనివర్సిటీ అభివృద్ధికై రూ.1000 కోట్లు ప్రకటించి ఈనెల 7న ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ)కు రావడాన్ని ఓయూ రెగ్యులర్, కాంట్రాక్ట్ భోదన, భోదనేతర, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, టైం స్కేల్ ఉద్యోగులు, పార్ట్ టైం టీచర్లు సాధరంగా ఆహ్వానిస్తూ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ నుండి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల జేఏసీ లోని 10 సంఘాల ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి 01-09-2004 ముందు నియమించబడిన అధ్యాపకులకు ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలన్నారు. 01-09-2004 తరువాత నియమించబడిన ఉద్యోగులకి కాంట్రిబ్యూటరీ పెన్షన్(సీపీఎస్) అమలు చేయాలన్నారు. యూజీసీ నిబంధనలు, జి.వో.ఎం.ఎస్ నెం.15లను ఉల్లంఘిస్తూ, కేవలం ఇంటర్వ్యూల ఆధారంగా 47 మంది అర్హతగల ఉపాధ్యాయులకు సీఏఎస్ ప్రమోషన్లను తిరస్కరించబడిన వారికి సమీక్షించి తిరిగి ప్రమోషన్లను ఇవ్వాలని, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. అకడమిక్స్, అడ్మినిస్ట్రేషన్లో గణనీయమైన కృషి చేసిన కాంట్రాక్టు ఉపాధ్యాయులు చాలా కాలంగా పనిచేస్తున్నారని, కాబట్టి, తెలంగాణ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి మరియు పునరుజ్జీవింపజేయడానికి కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ తక్షణమే జరగాలన్నారు. క్రమబద్ధీకరణ చేసే వరకు గత ఏప్రిల్ లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులకు సమానమైన పోస్టులను పక్కనపెట్టి వారందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ యూజీసీ పే స్కేలు అమలు చేస్తూ మిగిలిన ఖాళీలకు నియామకాలు చేపట్టవచ్చన్నారు. పార్ట్-టైమ్ ఉపాధ్యాయులను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు అప్గ్రేడ్ చేయాలన్నారు. కాంట్రాక్ట్, టైమ్-స్కేల్ నాన్ టీచింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అన్నారు. క్రమబద్ధీకరణ చేసే వరకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. టైమ్-స్కేల్ కు, కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ సిబ్బందికి 60 శాతం ఈపీఎఫ్ ని వెంటనే చెల్లించాలని అన్నారు. అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు కూడా ఇవ్వండి లేదని అన్నారు. కావున వారికి రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన వేతనాన్ని అమలు చేయాలని అన్నారు. యూనివర్శిటీ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించడం అనేది వారికి, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సంరక్షణ సకాలంలో అందేలా చూడటం చాలా కీలకం అన్నారు. కావున వీళ్ళందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, ఉద్యోగులందరికీ న్యాయమైన ప్రయోజనాలను కాపాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే జోక్యం చేసుకుని, పరిష్కరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు ప్రొ.బి.మనోహర్, ప్రొ.సురేందర్ రెడ్డి, డా.ఎ.పరుశరామ్, డా.ఎస్.విజేందర్ రెడ్డి, డా.కుమార్, ఖాదర్ ఖాన్, నాగరాజు, పవన్ కుమార్, డా.సోమేశ్ బొమకుర్తి, వి.విఠల్ గౌడ్, రాజేశ్, ఎస్.ఎల్.పద్మ, ప్రదీప్, డా.ధర్మాతేజ, మల్లేశ్, డా.రామకృష్ణ, వి.వెంకటేష్, అక్బర్ భాగ్, డా.జానకి రెడ్డి, పి.వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ ప్రచారం



**వెల్దండ,డిసెంబర్ 5 (నేటి దర్శిని):** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలను ఆకట్టుకోవడంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అభ్యర్థి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మట్ట యాదమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తన విజయానికి తోడ్పడతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తన విజయానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, వారిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. వెల్దండ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందుతుందని మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, వెల్దండ పట్టణ అధ్యక్షుడు ఎర్ర శీను, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, వెల్దండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, ఎండి రషీద్, పురుషోత్తం, మట్ట భరత్, గుద్ధ టి. కిష్టాలు, ఎండి హమీద్, కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినం సందర్భంగా గాంధీ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

● వైఎస్ఆర్‌సీపీ నేత తడక జగదీశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో 1000 మందికి చికెన్ బిర్యానీ, వితరణ





**హైదరాబాద్,డిసెంబర్ 5 (నేటి దర్శిని):** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఎదుట శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలు, అన్నార్తులు,రోగి సహాయకులు సహా సుమారు 1000 మంది లబ్ధిదారులకు చికెన్ బిర్యానీ అందించడంతో పాటు 300 వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గుప్తా మాట్లాడుతూ, దామోదర్ రాజనర్సింహ ఇంకా వంద జన్మదినాలు జరుపుకోవాలని, త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వారికి శ్రీ వెంకటేశ్వర స్వామివారి కరుణ కటాక్షాలు లభించి అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే, ఆర్యవైశ్య సంఘం తరఫున మాట్లాడిన గుప్తా, ఉమ్మడి మెదక్ జిల్లాలో దేవదాయ కమిటీలు, మార్కెట్ కమిటీలు, కార్పొరేషన్‌లలో ఆర్యవైశ్యులకు పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులు కల్పించాలని దామోదర్ రాజనర్సింహను అభ్యర్థించారు. వైశ్యుల ఏ సమస్య వచ్చినా ముందుండి తోడ్పాటు అందించాలని కోరారు దామోదర్ రాజనర్సింహ చేపట్టే ప్రతి కార్యం విజయవంతం కావాలని,వారికి ఆయురారోగ్యాలు, శాంతి, శ్రేయస్సులు సిద్ధించాలని జగదీశ్వర్ గుప్తా ఆకాంక్షించారు.



## ఇండస్ట్రీని షేక్ చేస్తుంది ఈ వయ్యారి




# రాజమౌళి మాస్టర్ ప్లాన్.. ‘అవతార్ 3’లో ‘వారణాసి’ గ్లింప్స్.!

హాలీవుడ్ విజువల్ వండర్ ‘అవతార్ 3: ఫైర్ అండ్ యాష్ డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ విడుదల సందర్భంగా ఒక క్రేజీ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘వారణాసి’. ఈ సినిమాలో ప్రియాంకచోప్రా కథానాయికగా నటిస్తుండగా.. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా నుంచి ఇటీవలే టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ గ్లింప్స్‌ను ‘అవతార్ 3’ సినిమాతో పాటు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ప్రదర్శించేందుకు ప్రణాళికలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ‘వారణాసి’ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో, గ్లోబల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. దీంతో ఈ సినిమా క్రేజ్ గురించి ప్రేక్షకులకు ఒకేసారి పరిచయం చేయాలంటే, ‘అవతార్ 3’ లాంటి భారీ వేదిక సరైనదని రాజమౌళి భావించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.మరోవైపు వారణాసి మాత్రమే కాకుండా క్రిస్టోఫర్ నోలన్, మార్వెల్ స్టూడియోస్‌కు చెందిన కొత్త చిత్రాల టీజర్‌లను కూడా ‘అవతార్ 3’తో పాటు ప్రదర్శించే అవకాశం ఉందని హాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.


# బడా హీరోల సినిమాల్లో బంపర్ ఆఫర్ అందుకుంటుంటున్న మీనాక్షి చౌదరి

ప్రస్తుతం ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు మీనాక్షి చౌదరి. ఈ అమ్మడు ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. వరుస సినిమాలతో యమా బిజీ అయ్యింది ఈ వయ్యారి భామ మొన్నటి వరకు మీనాక్షికి చెప్పుకోదగ్గ ఆఫర్స్ రాలేదు. కానీ ఇప్పుడు క్యూ కడుతున్నాయి. అందంతో పాటు నటనతోనూ అదరగొడుతుంది ఈ చిన్నది.ఇచట వాహనములు నిలుపరాదు అనేసినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది మీనాక్షి. సుశాంత్ హీరోగా నటించిన ఈ సినిమా అంతగా ఆడలేదు. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో తన గ్లామర్ తో కట్టిపడేసింది. అడవి శేష్ నటించిన హిట్ 2 మీనాక్షికి మంచి గుర్తింపు తెచ్చింది.ఇక ఇప్పుడు ఈ చిన్నది సెన్సేషన్ గా మారిపోయింది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల సినిమాల వరకు అన్ని ఆఫర్స్ అందుకుంటుంది. మహేష్ తో గుంటూరు కారం సినిమాలో మెరిసింది. అలాగే తమిళ్ లో దళపతి విజయ్ గోట్ లోనూ కనిపించింది. ఇక రీసెంట్ గా లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో సూపర్ హిట్స్ అందుకొని ఫుల్ జోష్ మీద ఉంది ఈ బ్యూటీ.ఇక ఇప్పుడు ఈ అమ్మడు లిస్ట్ లో బడా సినిమాలు చాలానే ఉన్నాయి. అలాగే ఒకటి రెండు పాన్ ఇండియా సినిమాలు కూడా ఉన్నాయని టాక్. ఇదిలా ఉంటే మీనాక్షి రీసెంట్ గా తన క్రష్ ఎవరో చెప్పేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ.. స్కూల్ టైం లో నాకు ఓ క్రష్ ఉండేది. మా స్కూల్ టీచర్ అంటే నాకు క్రష్ ఉండేది. నా ఒక్కదానికే కాదు మా స్కూల్ లో ఉండే అమ్మాయిలందరికి ఆతని పై క్రష్ ఉండేది.అతనే నా ఫస్ట్ క్రష్ ఆ తర్వాత ఎవరిపై ఆ ఫీలింగ్ కలగలేదు అని చెప్పుకొచ్చింది. అలాగే జీవితంలోఅందరికి ఎవరో ఒకరి మీద క్రష్ కలుగుతుంది. మా సంక్రాంతికి వస్తున్నాం సినిమా కూడా అదే కథతో తెరకెక్కింది. ఈ సినిమా మంచి విజయం సాధించడం సంతోషంగా ఉంది అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి.






# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల




కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా ’తేరే ఇష్క్ మే’. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో ’రాంఝణా’, ’అత్రంగి రే’ తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# ఓటీటీలోకి వచ్చేసిన రష్మిక మందన్నా ‘ది గర్ల్ ఫ్రైండ్’.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ ‘ది గర్ల్ ఫ్రెండ్’ ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ లో ఈరోజు నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, మరియు హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, RNI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365